# కందిలి

www.kandilinews.com

న్యూస్.. దారిచూపే దీప శిఖ

గురువారం | 28.05.2026 సంపుటి: 01 | సంచిక: 260 | వెల: రూ. 4 /- TGTEL/25/A 1800




మీ ప్రాంతంలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదా? అధికారుల చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా ప్రయోజనం కనిపించడం లేదా? ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారా?.. ఇలాంటి సమస్యలు ఏవైనా సరే.. 'కందిలి' దృష్టికి తీసుకురండి.

**70365 45130**

నంబరుకు వాట్సాప్ చేసి వివరాలు అందించండి. అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా కథనాలు అందించి, సమస్యల పరిష్కారానికి మా బాధ్యతగా కృషి చేస్తాం.

ఇట్లు.. టీం కందిలి



# రెక్కల కష్టం.. నీళ్లపాలు!

- అకాల వర్షా నికి ఉమ్మడి మెదక్ జిల్లాలో తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలు
- కల్లాలు, కొనుగోలు కేంద్రాలతో పాటు రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది
- టార్పాలిన్లు కూడా ఇవ్వకపోవడం, కొనుగోళ్లు జాప్యం కావడమే కారణమంటున్న రైతులు
- బస్తాల్లో నింపి రవాణాకు సిద్ధంగా ఉంచి వడ్లూ తడిసిపోయాయ్
- తడిసి వడ్లను ఆరబెట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు
- ధాన్యం మొలకెత్తకముందే కొనుగోలు చేయాలని నేతలు, అన్నదాతల డిమాండ్

4 లో



## సదాశివపేటలో..
## అభివృద్ధి కార్యక్రమాల్లో నిర్మలా జగ్గారెడ్డి!

6 లో




# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే.. కల్లాల్లో తడిసి ముద్దయిన వడ్లు!

- ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి
- వారం రోజుల పాటు ఇసుక రవాణా ఆపి... ఆ లారీలను ధాన్యం కోసం వాడాలి
- రైతుల సమస్యలు వదిలేసి.. రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నేతలు
- క్వింటాలుకు 5 కిలోల తరుగుతో పాటు ఏ-గ్రేడ్ ధాన్యానికి బీ-గ్రేడ్ ధరతో రైతులను నిలువునా దోచుకుంటున్న మిల్లర్లు
- చిన్నకోడూరులో తడిసిన వడ్లను పరిశీలించిన సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు

3 లో





# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే... అన్ని వర్గాలకు సమ న్యాయం!

- మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం
- శ్వేతను శాలువాతో సత్కరించి అభినందించిన కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్

**కందిలి, పటాన్ చెరు**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా అన్ని వర్గాలకూ సమన్యాయం చేస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, బహుజన ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ వారసత్వాన్ని గౌరవిస్తూ, ఆమె మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా నియమితులైన మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత బుధవారం చిట్కుల్ వచ్చారు. నీలం మధు ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నీలం మధు ఆమెకు శాలువా కప్పి, మిఠాయి తినిపించారు. ఘనంగా సత్కరించి అభినందించారు.

**పెద్దపీట వేస్తోన్న.. కాంగ్రెస్ ప్రభుత్వం!**

''తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు, సాయుధ పోరాట యోధులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ కుటుంబానికి సముచిత స్థానం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో మాట ఇచ్చారు. ఇప్పుడు చిట్యాల శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. ఇది బహుజన వర్గాలకు, ముఖ్యంగా రజక సామాజిక వర్గానికి దక్కిన గౌరవ''మని నీలం మధు ముదిరాజ్ తెలిపారు.

**నమ్మకాన్ని నిలబెట్టుకుంటా!**

''నాపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు. నన్ను సత్కరించి, అభినందించిన నీలం మధు ముదిరాజ్‌కు కృతజ్ఞతలు. చాకలి ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా చిట్కుల్ లో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం గొప్ప విషయం. రాష్ట్రంలో మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు వారి సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తాను. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా''నని ఈ సందర్భంగా చిట్యాల శ్వేత స్పష్టం చేశారు.



# గడ్డపోతారం మున్సిపాలిటీలో... రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు!

- మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**కందిలి, పటాన్ చెరు:** పటాన్ చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం, లక్ష్మీపతిగూడెం, వావిలాల, గడ్డ పోతారం, అల్లీ నగర్, కిష్టాయపల్లి, ఖాజీపల్లి, జీఎంఆర్ కాలనీలలో రూ.15కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ సుష్మ గణేష్, వైస్ ఛైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, కౌన్సిలర్లు, కో- ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే.. కళ్లాల్లో తడిసి ముద్దయిన వడ్లు!

- **ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి**
- **వారం రోజుల పాటు ఇసుక రవాణా ఆపి... ఆ లారీలను ధాన్యం కోసం వాడాలి**
- **రైతుల సమస్యలు వదిలేసి.. రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నేతలు**
- **క్వింటాలుకు 5 కిలోల తరుగుతో పాటు ఏ-గ్రేడ్ ధాన్యానికి బీ-గ్రేడ్ ధరతో రైతులను నిలువునా దోచుకుంటున్న మిల్లర్లు**
- **చిన్నకోడూరులో తడిసిన వడ్లను పరిశీలించిన సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు**

**కందిలి, సిద్దిపేట**

సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంతో పాటు గోనపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సందర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో కన్నీళ్లు పెట్టుకుంటున్న రైతులను కలిసారు. అధైర్యపడొద్దని, అండగా ఉండి కొట్లాడతామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనకపోవడం వల్లే ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

## హరీశ్ రావు కామెంట్స్!

- అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించి రైతులను మోసపుచ్చుతూ నాటకాలు ఆడుతున్నాయి. వడ్లు, మక్కలు, సన్ ఫ్లవర్, శనగలు, జొన్నలు కొనమంటే కాంగ్రెస్ నాయకులు కేంద్రం మీద నెపం నెడుతున్నారు.
- మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉండి కూడా బీజేపీ వాళ్లు వడ్లు కొనాలని ఇక్కడ ధర్నాలు చేస్తున్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయని ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాళ్లు రోడ్డెక్కుతున్నారు.
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎఫ్సీఐ లెవీ కోటాను, ఎరువుల కోటాను రాష్ట్రానికి సకాలంలో ఇవ్వకుండా మోసం చేస్తుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రైతులను గాలికి వదిలేసింది. ఇద్దరూ కలిసి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు.
- గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎరువులకు, వడ్ల కొనుగోళ్లకు ఏనాడూ ఇబ్బంది రాలేదు. ఆనాడు కేసీఆర్ తెచ్చిన కాళేశ్వరం జలాలతో బంగారం లాంటి పంటలు పండిస్తే.. ఇవాళ కొనేవాడు లేక, ఆ పంట అమ్ముకోవడం రైతులకు కష్టమైపోయింది.
- సాధారణంగా రోహిణీ కార్తె నాటికి వడ్ల కొనుగోళ్లు పూర్తవుతాయి. కానీ ఈ ప్రభుత్వం ఆన్‌లైన్ ట్యాగింగ్, కొత్త రూల్స్ పేరుతో నెల రోజులు కాలయాపన చేయడం వల్లే నేడు ఈ దుస్థితి దాపురించింది.
- రాష్ట్రంలో 80% వడ్లు కొన్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో ఏసీ రూముల్లో కూర్చుని చెబితే నిజాలు తెలియవు. ఏ మార్కెట్‌కి పోయినా ఇంకా సగం ధాన్యం కల్లాల్లోనే ముగ్గుతోంది. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. తడిసిన వడ్లు రేపటికల్లా మొలకలు వచ్చి పగిలిపోతాయి.
- వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు స్పందించాలి. కలెక్టర్లు, తహసీల్దార్లు, డీఆర్డీఏ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ పెట్టాలి. తడిసిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలి. ఎలాంటి ఆంక్షలు లేకుండా తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి.
- రైస్ మిల్లర్లు బస్తాకు 43 కిలోలు పెడితేనే దించుకుంటామని, లేకపోతే మిల్లుల దగ్గరకు రావొద్దని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్తే మీరే మిల్లర్లతో మాట్లాడుకోండని చేతులెత్తేస్తున్నారు.ఏగ్రేడ్ వడ్లను కూడా బీగ్రేడ్ కింద రాస్తున్నారు. క్వింటాలుకు 3 నుంచి 5 కిలోల తరుగు తీస్తున్నారు. ఇలా రెండు విధాల రైతులు నష్టపోతున్నారు.
- రవాణా ఛార్జీలు, హమాలీ ఛార్జీలు, ట్రాక్టర్ల వెయిటింగ్ ఛార్జీలు, కాంటా డబ్బులు అన్నీ రైతుల నెత్తినే రుద్దుతూ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది. తొలుత 90 లక్షల టన్నులు కొంటామన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పుడు 70 లక్షలే కొంటామనడం సిగ్గుచేటు. రాష్ట్రంలో కోటి 40 లక్షల టన్నుల దిగుబడి వస్తుంటే, కేంద్రం కేవలం 51 లక్షల టన్నుల కోటానే ఇచ్చింది.
- బీజేపీ ఎంపీలు ఇక్కడ ధర్నాలు చేయడం కాదు. ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి కోటా పెంచేలా కొట్లాడాలి. ఆనాడు కేంద్రం కోటా ఇవ్వనప్పుడు కేసీఆర్ మంత్రులతో సహా ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశారు. సన్ ఫ్లవర్, జొన్నలు, శనగలు కేంద్రం కొనకపోయినా, రైతులు నష్టపోవద్దని రాష్ట్ర ప్రభుత్వ డబ్బులతోనే కేసీఆర్ కొనుగోలు చేశారు.
- కేంద్రం మూడు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి రూ.3వేల కోట్ల భారం మోపింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యాట్ (VAT) పెంచి మరో రూ.2వేల కోట్ల భారం మోపింది. ఇద్దరూ కలిసి రూ.5వేల కోట్లు దోచుకుంటూ రైతుల, సామాన్యుల నడ్డి విరుస్తున్నారు.
- ధర్నాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ముందు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 27% వ్యాట్‌ను 10%కి తగ్గించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. వారం రోజుల పాటు ఇసుక తవ్వకాలను, రవాణాను ఆపివేయాలి. వేలాదిగా ఉన్న ఆ ఇసుక లారీలను, ఆర్టీఏ అధికారులను వడ్ల రవాణాకు కేటాయించాలి. ప్రభుత్వానికి రైతులు ముఖ్యమా? ఇసుక మీద వచ్చే ఆదాయం ముఖ్యమా? తేల్చుకోవాలి.













# రెక్కల కష్టం.. నీళ్లపాలు!

- అకాల వర్షా నికి ఉమ్మడి మెదక్ జిల్లాలో తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలు
- కల్లాలు, కొనుగోలు కేంద్రాలతో పాటు రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది
- టార్పాలిన్లు కూడా ఇవ్వకపోవడం, కొనుగోళ్లు జాప్యం కావడమే కారణమంటున్నరైతులు
- బస్తాల్లో నింపి రవాణాకు సిద్ధంగా ఉంచి వడ్లూ తడిసిపోయాయ్
- తడిసి వడ్లను ఆరబెట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు
- ధాన్యం మొలకెత్తకముందే కొనుగోలు చేయాలని నేతలు, అన్నదాతల డిమాండ్

**కందిలి, సిద్దిపేట**

అర్ధరాత్రి సమయంలో కురిసిన అకాల వర్షం అన్నదాతలకు కడగండ్లనే మిగిల్చింది. కల్లాల్లో, రోడ్లపై ఆరబోసిన ధాన్యంతో పాటు కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మిల్లులకు తరలించకుండా ఉండిపోయిన ధాన్యం కూడా తడిసి ముద్దయింది. వరద తీవ్రతకు కొన్ని చోట్ల ధాన్యం కొట్టుకుపోయింది. ఆరుగాలం కష్టం చేతికి అందకుండాపోవడంతో రైతన్నలు తీవ్ర వేదనకు గురయ్యారు. ధాన్యం అమ్మిన డబ్బులు వస్తే, కనీసం కొన్ని అప్పులయినా తీరుతాయని అన్నదాతలు భావించారు. తీరా పంట మొత్తం నష్టంపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతూ కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో కనిపిస్తున్నారు.

**ఇప్పటికైనా వేగం పెంచాలి!**

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని రైతులతో పాటు వివిధ పార్టీల నేతలు డిమాండ్ చేస్తున్నారు. కొనుగోళ్లలోనూ వేగం పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరింత జాప్యం జరిగితే, వర్షాల వల్ల తీవ్రస్థాయిలో అన్నదాతలు నష్టపోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. అధికారులు మాత్రం... చివరి గింజ వరకూ కొంటామని , రైతులు ఆధైర్యపడొద్దని వివరిస్తున్నారు.











# ప్రభుత్వ నిర్లక్ష్యంపై... ఆగ్రహ జ్వాలలు!

- కొనుగోళ్లలో జాప్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవడంతో రాస్తారోకోలు
- ఆరుగాలం కష్టం నీళ్లపాలయ్యిందంటూ ఆవేదన
- కొనుగోళ్లలో వేగం పెంచకపోవడం, మిల్లర్లు సతాయించడంతోనూ సమస్య
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించడమూ కారణమే
- గుమ్మడిదల ప్రధాన రహదారి దిగ్బంధం
- మెదక్ కలెక్టరేట్ వద్ద సర్ధన గ్రామస్తుల ధర్నా

కందిలి, మెదక్



కొనుగోళ్ల జాప్యంపై రైతులు, వివిధ పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం ధాటికి ధాన్యం నీళ్లపాలు కావడంతో రోడ్డెక్కారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు తీరు మార్చుకోవాలని నినాదాలు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి, కొనుగోళ్లలో వేగం పెంచాలని డిమాండ్ చేశారు.

**గుమ్మడిదల ప్రధాన రహదారిపై.. నేతల నిరసన!**

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం కారణంగా క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని బీఆర్ఎస్ నేతలు, రైతులు ఆందోళనకు దిగారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారిపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఈ నిరసన కార్యక్రమంలో గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షుడు సదానందరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ కుమార్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి తదితరులు ఈ నిరసనలో పాలుపంచుకున్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం వేగంగా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**లారీలు తెప్పించాలని... రైతుల నినాదాలు!**

మెదక్ కలెక్టరేట్ లో హవేలీ ఘనపూర్ మండలం సర్దన గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలన్నారు. కొనుగోలు చేసిన వడ్లను తక్షణమే మిల్లులకు తరలించాలన్నారు. లారీల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. అకాల వర్షం వల్ల కేంద్రాల్లో ధాన్యం తడిసిందని, ఆ ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. సమస్యలన్నీ పరిష్కరిస్తామని అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.









# సదాశివపేటలో..
# అభివృద్ధి కార్యక్రమాల్లో నిర్మలా జగ్గారెడ్డి!

- **రూ.93లక్షలతో పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసే విద్యుద్దీపాలకు శంకుస్థాపన**
- **మాలపాడు గ్రామంలో మహిళా శక్తి భవన నిర్మాణ పనుల ప్రారంభం**

**కందిలి, సంగారెడ్డి**



టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి బుధవారం సదాశివపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సదాశివపేట పట్టణంలోని గాంధీచౌక్ వద్ద TUFIDC నిధులతో కోహీర్ బేస్ నుంచి దుర్గమ్మ దేవాలయం, ఆత్మకూర్ గౌని నుంచి సిద్దాపూర్ గౌని వరకు రూ.93.00లక్షల తో ఏర్పాటు చేయనున్న ఆధునిక విద్యుద్దీపాలకు టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం సిద్దాపూర్ ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ పనులు, బక్రీద్ పండుగకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ, వైస్ ఛైర్ పర్సన్ రేణుక చిరంజీవి, కౌన్సిల్ సభ్యులు, పట్టణ ముఖ్య నాయకులు, మున్సిపల్ కమిషనర్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

**మాలపాడు గ్రామంలో..**

**సమైక్య భవనానికి శంకుస్థాపన!**

సదాశివపేట మండలంలోని మాలపాడు గ్రామంలో ఇందిరా మహిళాశక్తి భవనం నిర్మాణ పనులను నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం డ్వాక్రా రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ ఛైర్మన్ గడీల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు యశ్వంతరావు, రవికుమార్, కాంగ్రెస్ నాయకులు మధు, చారి, గోపాల్ నర్సింలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మండల సమాఖ్య సమావేశంలో...**

**నిర్మలా జగ్గారెడ్డి**

సదాశివపేట మండల సమాఖ్య కార్యాలయంలో ప్రజా పాలనలో భాగంగా మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో గత సంవత్సరం నుంచి ఈ సంవత్సరం వరకు చేపట్టిన కార్యక్రమాలపైన చర్చించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా అమలవుతున్న కార్యక్రమాలు,ఉచిత బస్సు పథకం, జీవనోపాదులు, ప్రణాళికలు, పెట్రోల్ బంక్ మొదలైన అంశాల గురించి చర్చించారు.



Printed by SAKETH PUBLICATIONS, Published by Surkanti Rajender Reddy on behalf of Surkanti Rajender Reddy. Printed at Sangareddy and Published at H.No. 5-8-134/8, Plot No.75, Chanakyapuri Colony, Near St.Anthony School, Sangareddy, Telangana- 502001, Editor: Surkanti Rajender Reddy, RNI. NO. TGTEL/25/A 1800. Ph.7036545130. Emai id: Kandilinews@gmail.com